మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

ఆదివారం 31 డిసెంబరు 2023 పేజీలు 8

# సీఎంఆర్ టార్గెట్ పూర్తి చేయాలి

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** శనివారం హైదరాబాద్ డా.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరాఫరాల శాఖ అధికారులతో కష్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) వానాకాలం , యాసంగి,పై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి, కమిషనర్ డిఎస్ చౌహన్,లు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ వానాకాలం, యాసంగి 22-23, మిల్లర్లు వారికి కేటాయించిన రోజు వారి లక్ష్యాలను మిల్లింగ్ కెపాసిటీ ప్రకారం, డైలీ టార్గెట్ పూర్తి చేయుటకు జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. రైస్ మిల్లర్లు ధాన్యం తీసుకొని మిల్లింగ్ చేయకుండా ఎఫ్.సి. ఐ కి ఇవ్వాల్సిన ధాన్యం ఇవ్వకపోవడానికి గల కారణాలను మంత్రి సమీక్షించారు. డిసెంబర్ 31 వరకు రాష్ట్రం నుండి దాదాపు 28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఎఫ్.సి.ఐ. ఇవ్వాల్సి ఉందని తద్వారా ప్రభుత్వానికి రావాల్సిన డబ్బులు ఆగిపోయాయని మంత్రి తెలిపారు. మిల్లర్లు వారి సామర్థ్యం మిగతా 2లో

# అక్రమ మైనింగ్ అక్రమ ఇసుకపై..

# ఉక్కుపాదం మోపుతాం

- అధికారులు ఇసుక తరలింపుపై కఠిన చర్యలు తీసుకోండి
- అక్రమ ఇసుక తరలింపును అరికట్టకపోతే కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేస్తా
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి



**బాలానగర్ మేజర్‌న్యూస్ :** బాలానగర్ మండలం తో పాటు జడ్చర్ల నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో అక్రమ మైనింగ్ త్రవ్వకాలు అక్రమ ఇసుక త్రవ్వకాలు ఫిల్టర్ ఇసుక దందా వేబిల్ లేకుండా కంకర ఓవర్ లోడింగ్ చేసే టిప్పర్లపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని లేనిచో పనిచేయకుంటే పక్కన వెళ్ళిపోవాలనీ లేకుంటే కఠిన చర్యలు ఉంటాయని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి హెచ్చరించారు, శనివారం బాలానగర్ మండల కేంద్రంలోని హిల్ పార్క్ రెస్టారెంట్లో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు తాను నీతి నిజాయితీగా పని చేయాలనుకుంటున్నానని అధికారులు సహకరించాలని లేనిచో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు అక్రమ వ్యాపారాలు అడ్డుకోవడానికి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడానికి ఏమాత్రం వెనకడుగు వేయనని ఆయన పేర్కొన్నారు జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాలలో గతంలో కొనసాగిన ప్రస్తుతం కొనసాగుతున్న అక్రమ ఇసుక, మైనింగ్, భూకబ్జాలు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు బాలానగర్ మండల కేంద్రంలో కబ్జాకు గురైన గురైన భూముల గురించి వివరాలు సేకరించి తెలియజేయాలని ఇసుక మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలని అక్రమ మైనింగ్ కార్యక్రమాలపై కంకర ఓవర్ లోడింగ్ తరలింపు పై కఠినంగా వ్యవహరించాలని మిగతా 2లో

# బస్తీ దావఖానాను పరిశీలించిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** వనపర్తి పట్టణంలోని కేడీఆర్ నగరంలో ఉన్న బస్తీ దవఖానాను శనివారం ప్రజాపాలనలో భాగంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన దావాఖానలోని సమస్యలను మెడికల్ ఆఫీసర్ ప్రమోద్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ టెస్టులకు సంబంధించి బాధితులకు త్వరితగతిన రిపోర్టులను అందజేయలేక పోతున్నామని డాక్టర్ చెప్పారు. అందుకు కావలసిన ఏర్పాట్లు చేయాలని డాక్టర్ ఎమ్మెల్యేను కోరారు. అందుకు సానుకూలంగా ఎమ్మెల్యే స్పందిస్తూ ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్య పరిష్కారం చేస్తానని చెప్పారు.

# సక్సెస్సా ? వైఫల్యమా?

- సీరియల్ కిల్లర్ కేసు ఛేదింపులో పోలీస్
- ఈ ఏడాది సంచలనం కేసు
- నేరుగా పేరుచెప్పిన తర్వాతే
- నూతన టెక్నాలజీ ఎక్కడ?

అతనో సీరియల్‌కిల్లర్, గతమూడు సంవత్సరాలుగా 11మంది అమాయకులను నిర్ధాక్షిణ్యంగా మట్టు బెట్టాడు. ఈనెల 23న అతను పట్టుబడ్డాడు. కేసును పరిశోధించిన అధికారులకు రివార్డులు ప్రకటించారు. ఇంతవరకూ బాగానే ఉంది. కానీ మూడు సంవత్సరాలుగా నిరాటంకంగా 11హత్యలు జరిగే వరకు పోలీసులు ఏంచేసినట్లు అన్న ప్రశ్న సర్వత్రా వినిపిస్తున్నది. ఒక కేసులో సీరియల్ కిల్లర్ రామాటి సత్యనారాయణను పోలీసులు అదుపులోకి తీసుకుని సరియైన విచారణ జరపకుండా అతని నుండి కొంత భూమిని ఓ పోలీస్ అధికారి బంధువుల పేరున రిజిస్ట్రేషన్ చేయించికుని వదిలివేసాడన్న ఆరోపణలు వచ్చాయి. ప్రస్తుతం అదికూడా చర్చనీయాంశంగా మారింది. సదరు అధికారి అప్పుడే సరైన విచారణ జరిపి ఉంటే కొన్ని హత్యలు ఆగి మరిన్ని ప్రాణాలు దక్కేవిగా అంటున్నారు. సీరియల్ కిల్లర్ రామాటి సత్యనారాయణ కేసులో పోలీసులు సక్సెస్ ఎంత వైఫల్యమెంత అన్న ప్రశ్న సర్వత్రా ఉదయిస్తున్నది.

*– నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్*





● ఇదే కాదు తెల్కపల్లి మండలంలోని ఓ గ్రామంలో ఇద్దరు మైనర్ బాలికలు కనిపించకుండాపోయిన కేసులో వారిని వెతికి పట్టుకోవడంలో పోలీసుల వైఫల్యం స్పస్టంగా కనిపించింది. నెలల తర్వాత ఇతరజిల్లాలో బడిబాట కార్యక్రమంలో జరిపిన విచారణలో వారి చిరునామా తెల్సి తల్లి దండ్రుల వద్దకు చేరిన సంఘటనసైతం పోలీసుల వైఫల్యాన్ని చెప్పకనే చెపుతున్నది. కేవలం గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేకుఎస్కార్టుగా జరిపిన రాజకీయ యాత్రలకు కాపలాదారులుగా, విపక్షాల వారిని వెదించడంలో మునిగితేలడం తప్ప ప్రజా సమస్యలపై తమ విధులు సరిగ్గా నిర్వహించినదాఖలాలు లేవన్న ఆరోపణలు ఎన్నో.ఇక ఓ వ్యక్తి అక్రమ ఫైనాన్స్ ప్రారంభించి వడ్డీ ఆశ చూపి వందలాది మంది రైతులవద్దనుండి కోట్లరూపాయలు దండుకున్న వ్యక్తికి రాజకీయ నేత సూచనలమేరకు అక్రమ వ్యాపారికి అండగా రక్షణ కల్పించి బాదితులపైనే కేసులు నమోదు చేసి వారిని నేటికి ఇబ్బందులకు తీవ్ర అర్థిక మానసిక శిక్షకు గురిచేసిన పోలీసుల వైఖరికూడా ఈ ఏడాది నాగర్‌కర్నూల్ పోలీస్ చరిత్రపై మరకగానే మిగలనుంది. మిగతా 2లో

# ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి: మంత్రి జూపల్లి



**కొల్లాపూర్,/నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా కొల్లాపూర్ పట్టణంలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. సంబంధిత అభయహస్తం పథకాల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారులకు అధికారులు విధిగా సమగ్ర వివరాలు చదివి వినిపించి, ఒకటికి రెండు సార్లు సరిచూసుకొని పూరించాలన్నారు. దరఖాస్తులను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులను అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని సూచించారు. దరఖాస్తుదారులకు తాగునీరు, మిగతా 2లో

## సీఎంఆర్ టార్గెట్ పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

మేరకు మిల్లు ఆడించి యుద్ధప్రాతిపదికన ఎఫ్.సి. ఐ. సివిల్ సప్లైకు బియ్యం ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్లను సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్, సంబంధిత అధికారులతో సీఎంఆర్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రిగారి సూచనల మేరకు జిల్లాలో ఎలాంటి జాప్యం లేకుండా సీఎంఆర్ డెలివరీ టార్గెట్ పూర్తి చేయుటకు వెంటవెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్యాలు పూర్తి చేయువరకు సంబంధిత మిల్లులును తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కే సీతారామారావు, ఎస్ఓ ఏం. స్వామి కుమార్, డిఎం సివిల్ సప్లై బాలరాజ్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిని నాగమణి, సిసిఐ, డిఆర్డిఏ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉక్కుపాదం మోపుతాం

(మొదటి పేజీ తరువాయి)

ఆయన స్థానిక తాసిల్దార్ సంబంధిత అధికారులకు ఆదేశించారు అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ప్రజలు కూడా అక్రమ వ్యాపారలా గురించి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని తమాకెందుకులే అని వేయరాదని అన్నారు సమర్థవంతమైన పరిపాలన కొనసాగాలంటే ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు అక్రమ దందాలపై ఫిర్యాదు చేయండి చర్యలు తీసుకోకపోతే నాకు తెలియజేయండి నేను బాధ్యులైన అధికారులపై తగు చర్యలు ఉండే విధంగా ఉన్నతాధికారులకు తెలియజేస్తారని అన్నారు ప్రజాపాలనలో ప్రజలే పాలకులు న్యాయ నిర్ణయతలు అని అన్నారు అంతకు ముందు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం జరిగే ఆయన బర్త్డే వేడుకల కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిరుద్ రెడ్డిని పూలమాలలు సన్మానించి కేక్‌కట్ చేసి స్వీట్లు పంచారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్, తిరుపతి, వెంకటేశ్వర రెడ్డి, వెంకట్ రెడ్డి, భాస్కర్ నాయక్, బుజ్జా నాయక్, శ్రీకాంత్, సోమ్లా నాయక్, లింబ్యా నాయక్, భాస్కర్ గౌడ్, గోపాల్ నాయక్, విజయ్ నాయక్, శ్రీను నాయక్, సూర్య నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి: మంత్రి జూపల్లి

(మొదటి పేజీ తరువాయి)

టెంట్లు, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి లోటు రాకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా అర్హులకు ప్రభుత్వ పథకాలను అందజేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి పథకం లబ్ధిదారునికి చేరే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

***ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదు: మంత్రి జూపల్లి***

ప్రజలకు సేవచేసేందుకే ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారని, కానీ సమస్యల పరిష్కారం కోసం తమ్ వద్దకు వచ్చే సామాన్యులను ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ అధికారుల దగ్గరికి పోతే లంచం డిమాండ్ చేశారని, ఇప్పటికే కొన్ని డబ్బులు కూడా ముట్టజెప్పానని ఓ మహిళ మంత్రి దృష్టికి తెచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి లిఖితపూర్వక ఫిర్యాదు చేయాలని, ఆధారాలు సమర్పిస్తే. విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. నాయకులు, అధికారులు ఎవరైనా సరే ప్రజలను ఇబ్బందులు పెడితే సహించేది లేదని మంత్రి జూపల్లి హెచ్చరించారు.

## బిఎడ్ నూతన సిలబస్ విడుదల



**మహబూబ్నగర్ పియు మేజర్‌న్యూస్:** మారిన బీ.ఎడ్ నూతన సిలబస్ లో భాగంగా కమిటీ సభ్యులైన బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఇన్ ఎడ్యుకేషన్ లో ఆమోదముద్ర వేసిన తర్వాత పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఎల్బి లక్ష్మీకాంత్ రాథోడ్ శనివారం పీయూలో నూతన సిలబస్ను విడుదల చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ గిరిజ మంగతయారు, , డైరెక్టర్ అకాడమిక్ ఆడిట్ సెల్ మధుసూదన్ రెడ్డి, బోర్డ్ ఆఫ్ స్టడీస్ కమిటీ సభ్యులు ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బషీర్ అహ్మద్, గవర్నమెంట్ బీఈడీ కళాశాల అధ్యాపకులు డా.జగదీశ్వరయ్య, ఎడ్యుకేషనల్ డిపార్ట్మెంట్ డా.జంగం విశ్వనాథ్, మోంజే ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డా.ఎబినైజర్ పాల్గొన్నారు.

## హెచ్‌ఎంకు సన్మానం



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న హెచ్ఎం అబ్దుల్ హక్ ను కౌకుంట్ల మండల కేంద్రంలోని పొలైట్ మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలైట్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రవికుమార్ గౌడ్, వైస్ ప్రిన్సిపల్ కథలయ్య యాదవ్, ఎంఆర్పి శ్రీను, హై స్కూల్ రవికుమార్, మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## సక్సెస్సా ? వైఫల్యమా?

(మొదటి పేజీ తరువాయి)



● నాగర్‌కర్నూల్ పట్టణానికి చెందిన రామాటి సత్యనారాయణ(47) వంశ పారంపర్యంగా వచ్చిన వనమూలికా వైద్యం చేస్తుండే వాడు. రియల్‌ఎస్టేట్ వ్యాపారంకూడా చేసేవాడు. గుప్తనిధుల తవ్వకాల పేరిట అమాయకులకు వలవేసి క్షుద్రపూజలు చేస్తూన్నట్లు నటిస్తూ తీర్థం పేరిట విషపూరిత ఆకురసాల ద్రావకం ఇచ్చి స్పృహకోల్పోయేలా చేసి ఆతర్వాత వారినోట్లో యాసిడ్ పోసి బండరాళ్లతో మోది దారుణగా హత్య చేయడం వారినుండి నగదు తీసుకోవడం ,భూములు రాయించుకొని అక్రమంగా సంపాదించాడని అరెస్టు సమయంలో పోలీసు ఉన్నతాదికారి వెల్లడించారు. తెలంగాణా ,ఆంధ్రప్రదేశ్ ,కర్నాటకరాష్ట్రాల్లో అతను ఈ మారణ కాండను కొనసాగించాడు. వనపర్తి జిల్లా రేవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోకి వచ్చే నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి సమీపంలోని ఓగ్రామంలో నలుగుర్ని ,నాగర్‌కర్నూల్ పోలీస్ స్టేషన్ పరిదిలో ఇద్దర్ని ,కొల్లాపూర్ ,కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక్కొక్కరిని ఏపిలోని అనంతపూర్‌జిల్లా బలగనూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోమరో అమాకుడిని దారుణంగా రామాటి సత్యనారాయణ హత్య గావించనట్లు పోలీసుల విచారణలో వెల్లడయింది.

***బహిర్గతమైంది ఇలా..*** సీరియల్ కిల్లర్ రామాటి సత్యనారాయణ పాపం పండింది. డిసెంబర్‌లో హైదరాబాద్ లంగర్ హౌస్‌కుచెందిన గోపుల వెంకటేష్ అనే వ్యక్తి నాగర్‌కర్నూల్‌కు చెందిన రామాటి సత్యనారాయణను కలిసేందుకు వెలుతున్నట్లు అతని భార్యకు చెప్పి వచ్చాడు. ఐదురోజులైనా తిరిగి రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు అందింది. నాగర్‌కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ చొరవతో నాగర్‌కర్నూల్ సిఐ విష్ణువర్ధన్ రెడ్డి ఎస్ఐ మహేందర్‌లు తమ టీంతో రామాటి సత్యనారాయణను విచారించడంతో మూడుసంవత్సరాల పాపాల చిట్టా బయట పడింది.

***పెరిగిన టెక్నాలజీ ఎక్కడ?..*** కేసుల దర్యాప్తులో టెక్నాలజీని ఉపయోగిస్తున్నామని చెప్పుకునే పోలీసులు మూడేళ్లుగా 11మందిని దారుణంగా చంపితే ఎందుకు కనిపెట్టలేకపోయారన్న ప్రశ్న ఉదయిస్తున్నది. వరస హత్యల కేసును పోలసులు ఛేదించినప్పటికి ఈ కేసులో పోలీసుల సక్సెస్ ఎంత ?వైఫల్యమెంత అన్న ప్రశ్న తెలెత్తుతుంది. కేవలం నేతల లేఖలపోస్టింగ్‌లతో వచ్చి వారి సేవలకే పరిమితమై తమ విద్యుక్త ధర్మాన్ని సరిగ్గా నిర్వర్తించకపోవడం వల్లే పోలీసు శాఖకు నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని పలు కేసులు మచ్చుగానే మిగిలిపోనున్నాయన్న భావన సర్వత్రా వ్యక్త మవుతున్నది.

## రేషన్ కార్డు కోసం తెల్ల కాగితం పైన కూడా దరఖాస్తు చేయవచ్చు : కలెక్టర్ రవి నాయక్

**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రజాపాలన సందర్భంగా ప్రజలు రేషన్ కార్డుల కోసం తెల్ల కాగితం మీద దరఖాస్తు చేసుకున్నా సరిపోతుందని కలెక్టర్ జి .రవి నాయక్ స్పష్టం చేశారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శనివారం అయన భూత్పూర్ మండలం హస్నాపూర్, పాత మొల్గర గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలకు హాజరై దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు . జిల్లాలో ప్రజా పాలన ద్వారా అందిస్తున్న గ్యారెంటీ పథకాల కోసం సరిపడినన్నీ దరఖాస్తు ఫారాలను ప్రభుత్వం ద్వారా అందరికీ ముందుగానే ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇచ్చిన దరఖాస్తులన్నీ లబ్ధిదారుల ద్వారా తిరిగి తీసుకోవాలని , దరఖాస్తులు ఎక్కడ తప్పిపోకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పెన్షన్లు ,రైతు భరోసా వంటి వాటి కోసం ప్రత్యేకంగా దరఖాస్తులు చేయాల్సిన అవసరం లేదని ,ఎందుకంటే ఇదివరకే వారి పెన్షన్లు, రైతుబంధు పథకం కింద లబ్ధి వివరాల డేటా ఉంటుందని,వాటి ఆధారంగా పెంచిన పెన్షన్,రైతు భరోసా వంటివి వర్తిస్తాయని, దరఖాస్తుదారులు గమనించాలని స్పష్టం చేశారు. కొత్తగా పెన్షన్, గృహ జ్యోతి ,రైతు భరోసా వంటి పథకాలకు అర్హులైన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయా కౌంటర్లలోని దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించడమే కాక జనరల్ కౌంటర్ దగ్గర వెళ్లి పరిశీలిస్తూ అవసరమైతే జనరల్ కౌంటర్ ను ప్రత్యేక కౌంటర్ గా కూడా మార్చుకోవచ్చని తెలిపారు. భూత్పూర్ మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా, భూత్పూర్ తహసిల్దార్ రాజు పాల్గొన్నారు

## నాణ్యమైన విద్యనే మన లక్ష్యం : జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్




**మహబూబ్నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్:** శనివారం ఆర్వీఎం సమావేశ మందిరంలో నిర్వహించబడిన జిల్లాస్థాయి సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్నిపాఠశాలల్లో అన్నిమండలాలలో సంబంధిత స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మండల నోడల్ అధికారులు మండల విద్యాశాఖ అధికారులు జిల్లా స్థాయి సమగ్ర శిక్ష సమన్వయ అధికారులు పకడ్బందీగా క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయవలెనని అధికారులను ఆదేశించారు .ప్రతి మండలం 14 అధికారి ప్రతి స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు నెలలో తనపరిధిలో ఉన్న అన్ని పాఠశాలలను కనీసం ఒక్కసారి తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎడ్యుకేషన్ యాప్ లో వారు పరిశీలించిన అంశాలను నమోదు చేయవలెనని తెలియజేసారు. ప్రతి గ్రామంలో బడి బయట పిల్లల సర్వే ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల సర్వే ను కూడా పరిశీలించవలెనని తొలిమెట్టు ఉన్నతి లక్ష్య కార్యక్రమాల అమలు తీరును పరిశీలించవలెనని తెలియజేసారు. ప్రతి పాఠశాలలో గ్రంథాలయ పీరియడును పకడ్బందీగా నిర్వహించవలెనని అన్నారు. ఎస్ఏవన్ పరీక్షల్లో పదవ తరగతి విద్యార్థులు సాధించిన మార్కుల ప్రగతిని సమీక్షించారు. సమావేశంలో సియంఒ బాలు యాదవ్ బైకాని, ఏయంఒ శ్రీనివాస్, ప్లానింగ్ కోఆర్డినేటర్ గోవర్ధన్ గౌడ్ ,ఏయస్పి శ్రీ కాంత్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు లబ్ధిదారులు పేర్లను నమోదు చేసుకోవాలి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**పాలమూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలకు లబ్ధిదారులందరూ తమ పేర్లు నమోదు చేసుకోవాలని మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఎన్ఎం శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన మహబూబ్ నగర్ మున్సిపల్ పరిధిలోని 21 వ వార్డు బికే రెడ్డి కాలనీలో నిర్వహించిన మున్సిపల్ వార్డు సమావేశానికి హాజరయ్యారు. తమ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేసేందుకు ప్రభుత్వమే ప్రజల ముందుకు వచ్చి పనిచేస్తుందని, కలెక్టర్, శాసనసభ్యులు, అధికారులు ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని,. ప్రజలందరూ ఈ కార్యక్రమాలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. కలెక్టర్ జి. రవి నాయక్ మాట్లాడు తూ జిల్లాలో ప్రజా పాలన దరఖాస్తు ఫారాలకు ఎలాంటి కొరతలేదని, జిల్లాలో మొత్తం 2 లక్షల 30 వేల గృహలు ఉండగా, 4 లక్షల దరఖాస్తు ఫారాలను ముద్రించామన్నారు.మీసేవ సెంటర్లు లేదా జిరాక్స్ సెంటర్లలో దరఖాస్తు ఫారాలను కొనాల్సిన పనిలేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్,ఆర్డీవో అనిల్ కుమార్,కౌన్సిలర్ ఆనంద్ గౌడ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. జడ్పిటిసి కేవీయన్ రెడ్డి




**వంగూర్ మేజర్ న్యూస్.** పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జెడ్పిటిసి కెవిఎన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి తుమ్మలపల్లి కోనాపూర్ అన్నారం గ్రామాలలో శనివారం అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తులను ప్రజల నుండిఅధికారులు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా కెవిఎన్ రెడ్డి ఆయా గ్రామాల్లో పర్యటించి దరఖాస్తుల కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అభయ హస్తం గ్యారెంటీలను తప్పకుండా అమలుపరుస్తామన్నారు . పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వలక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కిరణ్మయి డిప్యూటీ తాసిల్దార్ వెంకటరమణ ఎంపీ ఓ కృష్ణ పంచాయతీరాజ్ ఏ ఈ మణిపాల్ సర్పంచులు అల్వాల్ రెడ్డి పరశురాములు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పండితు రావు ఎంపిటిసి రమేష్ గౌడ్ మాజీ సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి ఉప సర్పంచ్ వేమారెడ్డి లాలు యాదవ్ నారాయణరెడ్డి జనార్ధన్ సంబంధిత శాఖల అధికారులుతదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తు చేసుకోండి

**కృష్ణ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కృష్ణ,అయినాపూర్,ఆల్లంపల్లి, ఖాన్ దొడ్డి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభయహస్తం ఆరు గ్యారెంటీల ప్రజా పరిపాలన కార్యక్రమం నిర్వహించి లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని ఎంపిఓ రామన్న అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దయాకర్ రెడ్డి,మండల స్పెషల్ ఆఫీసర్ ఎపిడి డిఆర్డిఓ అంజయ్య, ఎంపిడిఓ యశోదమ్మ, పంచాయతీ కార్యదర్శి నర్సింహారెడ్డి, మదన్మోహన్ రెడ్డి, సర్పంచ్ రామకృష్ణ ధని,జయలక్ష్మి తిప్పయ్య, శ్రీనివాసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జననేత జడ్చర్ల ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి

### - మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** నవాబుపేట్ మండలకేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ప్రియతమ నాయకులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేద ప్రజల పెన్నిధి జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్ లు, వార్డు మెంబెర్స్, నామినేటెడ్ పదవులు ఉన్న అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ముఖ్య నాయకులు,ఎస్టీ సెల్,బీసీ సెల్,ఎస్సీ సెల్,మైనారిటీ సెల్, సినియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు, %చీూఖ×% నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు, అందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అందుల పాఠశాలను సందర్శించిన కమాండెంట్ సాంబయ్య



**ఇటిక్యాల మేజర్ న్యూస్.** జోగు లాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రం లోని 10వ బెటాలియన్ కమాం డెంట్ ఎన్.వి సాంబయ్య మరియు బెటాలియన్ మెన్ అండ్ ఆఫీసర్స్ గద్వాల జిల్లాలోని అందుల ఆశ్రమ పాఠశాలను శనివారం విక్షించి విద్యార్థులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా బెటాలియన్ తరపున అందుల ఆశ్రమ పాఠశాలకు 30 వేల రూపాయలను కమాండెంట్ గారి చేతుల మీదుగా అందివ్వడం జరిగింది మరియు అక్కడి విద్యార్థులకు పండ్లు పలహారాలను అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రిజర్వుఇన్స్పెక్టర్ అర్ పి సింఘ్ గారు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ లు శ్రీకాంత్ గారు,శ్రీశైలం గారు మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోండి



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయస్తంలో భాగంగా 6గ్యారంటీలకు అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అగ్రికల్చర్ ఆఫీసర్ రాజేందర్ అగర్వాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ భాస్కర్, ఏ.ఇ.వో. శ్రీనివాసులు, పంచాయితి కార్యదర్శి రామ్ మోహన్, అధికారులు, పుట్టపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులు సద్వినియోగం చేసుకోవాలి



**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయస్తంలో భాగంగా 6గ్యారంటీలకు అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ ఎల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా దరఖాస్తుల ద్వారా సమాచారం సేకరించి దాని ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిదంగా అభయహస్తం 6 గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకున్న మైనార్టీ మహిళలు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, అంగన్వాడి టీచర్స్, ఆషా కార్యకర్తలు, బుక్ కీప్పర్స్, పంచాయతీ సిబ్బంది, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నేడు దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ రాక



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** నేడు దేవరకద్ర మండలం మండల పరిధి గ్రామాలకు చెందిన మహిళలకు ఆడపడుచులకు నేడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి. వస్తున్నట్లు దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంజల్ రెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ నేతలు, ముఖ్య నాయకులు, బీసీ, ఎస్సీ ఎస్టీ, మైనారిటీ, సేవాదల్, యూత్ కాంగ్రెస్ నేతలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు కార్యక్రమంలో హాజరు కావాలి అని వారు అన్నారు.

## ఏఐసీసీ సెక్రెటరీ సంపత్ కుమార్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలి

### - యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నరసింహ



**అల్లంపూర్ మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సెక్రటరీ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కు ఎమ్మెల్సీ ప్రదవిచ్చి మంత్రి పదవి కేటాయించాలని అలంపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవర పోగు నరసింహ అన్నారు. శనివారం రోజు అల్లంపూర్ లోని తెలంగాణ హరిత టూరిజం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరసింహ మాట్లాడుతూ సంపత్ కుమార్ ఎన్ ఎస్ యు ఐ సంఘాలలో పార్టీ కోసం పని చేశారని కొన్ని ఇళ్ల తరబడి పార్టీని నమ్ముకుని పార్టీకి సేవలు అందించిన నాయకుడని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలని ఆయన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీని అల్లంపూర్ నియోజకవర్గం లో ఒక స్థాయిలో తీసుకువచ్చిన వ్యక్తి కార్యకర్తలను ఏకతాటిపైకి తెచ్చి కార్యకర్తల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించుకుంటూ వెళ్లిన ఏక నాయకుడు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అని అన్నారు. నియోజకవర్గంలోని ఏ మారముల గ్రామంలో ఏ ఒక్క కార్యకర్తకు ఏ ఆపద వచ్చిన నేను ఉన్నాను అంటూ ముందుకు వెళుతూ కార్యకర్తలకు ధైర్యం చెప్పిన ఏకైక నాయకుడు సంపత్ కుమార్ అని తెలిపారు. అల్లంపూర్ నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కు వెంటనే ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రి పదవి కేటాయించి నియోజకవర్గంలోని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు అభివృద్ధి చెందే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంపత్ కుమార్ కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రి పదవిని ఇవ్వాలని కోరారు. ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కలుషితం లేని వ్యక్తి ఒక రాజకీయ విశ్లేషకుడని ఏ ఒక్క కార్యకర్తకు ఆపద వచ్చిన తక్షణమే ఆదుకునే శక్తి సంపత్ కుమార్ కు ఉందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీలను నియోజకవర్గంలోనే కాక ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ప్రజల గుండెల్లో నిలిచే విధంగా ముందుకు తీసుకువెళ్లారని అన్నారు. అలాంటి నాయకుని ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ సోనియా గాంధీ మల్లికార్జున్ కార్ గేమ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టిలో ఉంచుకొని సంపత్ కుమార్ కు ఎమ్మెల్సీ పదవి కేటాయించి మంత్రి పదవి కేటాయించాలని పెద్ద ఎత్తున కార్యకర్తలు వారిని కోరుతున్నారని తెలిపారు. కార్యకర్త స్థాయి నుంచి ఎదిగిన సంపత్ కుమార్ కాంగ్రెస్ పార్టీని గుండెల్లో పెట్టుకొని ప్రజలకు అండదండలుగా ఉంటూ గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన సంపత్ కుమార్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి దిశగా తీసుకువెళ్లారని తెలిపారు. ప్రజల సమస్యలపై రైతుల సమస్యలపై అనేక పోరాటాలు చేసిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ముందుకు వెళ్లారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు ధర్మరాజు ,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బుచ్చన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎల్లన్న ,శేఖర్, బాబు ,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి - తహశీల్దార్ మళ్ళికార్జున రావు



రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం స్పెషల్ ఆఫీసర్ తహశీల్దార్ మళ్ళికార్జున రావు ఆధ్వర్యంలో ప్రజాపాలన దరఖాస్తులు యన్మంగండ్ల గ్రామంలో స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అయిదు పథకాల కోసం ఒకే దరఖాస్తు ఫారం లో నింపే విధంగా ప్రభుత్వం ఖరారు చేసింది కావున మహాలక్ష్మి, రైతుభరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాల కోసం అందులోనే వివరాలు సమర్పించాలి. కావున ఇంటి యజమాని పేరు, పుట్టిన తేదీ, సామాజిక వర్గం, ఆధార్, రేషన్ కార్డు, మొబైల్ నంబరు, వృత్తి, చిరునామా, కుటుంబ సభ్యులందరి వివరాల వంటి పది అంశాలను పూరించాలి. ఆ తర్వాత అభయహస్తం గ్యారంటీ పథకాల్లో దేనికి దరఖాస్తు చేస్తున్నారో వాటికి టిక్ చేయాలని దరఖాస్తులో పేర్కొన్నారు.ఆధార్, తెల్లరేషన్ కార్డు జిరాక్స్ ప్రతిని దరఖాస్తుకు జత పరచాలి. ఇప్పటికే ఫించను పొందుతున్న లబ్ధిదారులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వం తెలిపింది. ఇంటి స్థలం కోసం దరఖాస్తు కోసం దరఖాస్తు చేసే ఉద్యమకారులు ఎఫ్ఐఆర్ నంబరును ప్రస్తావించాలి. దరఖాస్తుల ద్వారా సమాచారం సేకరించి.. దాని ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వార్డులలో సమస్యలను పరిష్కరిద్దాం - మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అల్లంపూర్ మున్సిపాలిటీలోని ఆయే వార్డులలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అల్లంపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమన్నారు. శనివారం రోజు మున్సిపాలిటీలోని చైర్పర్సన్ మనోరమ అధ్యక్షతనలో కమిషనర్ గోల్కొండ నరసయ్య ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ అల్లంపూర్ మున్సిపాలిటీలోని ఆయా వార్డులలో అనేక సమస్యలు నెలకొన్నాయని వెంటనే అట్టి సమస్యలు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. 15వ ఆర్థిక ఫైనాన్స్ నుండి రెండో అవార్డు సంతోష్ నగర్ యందు వీరమ్మ ఇంటి నుండి కోతి సవరణ ఇంటి వరకు హెచ్ డి పి పైప్ లైన్ వేయుటకు తీర్మానించడం జరిగిందన్నారు. అలాగే ఒకటవ వార్డులోని 15వ ఫైనాన్స్ నుండి అంబేద్కర్ కాలనీలో మంచినీటి పైపులైన్ మార్చుట కొత్త వాల్సు కొనుగోలు చేయుటకు తీర్మానించడం జరిగిందని అన్నారు. 9వ వార్డులో చేనేత కాలనీలా నీళ్ల ట్యాంకు మరమ్మతు నిర్వహణ కొరకు ఐదు లక్షల రూపాయలను కేటాయించాలని తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. ప్రతి వార్డులో ఇంకా ఏమైనా సమస్యలు నెలకొని ఉంటే ఆయా వార్డులకు చెందిన కౌన్సిలర్లు తమ దృష్టికి తీసుకురావాలని చైర్పర్సన్ కౌన్సిలర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జయలక్ష్మి ఇంతియాజ్ లక్ష్మీదేవి సుష్మ సరోజ సుదర్శన్ గౌడ్ కోఆప్షన్ మెంబర్స్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

## పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి - ప్రధానోపాధ్యాయులు నిజాముద్దీన్



**కృష్ణ మేజర్ న్యూస్:** మండలంలోని విద్యార్థులు పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూపర్ సపోర్ట్ అధికారీ , ప్రధానోపాధ్యాయులు శ్రీ నిజాముద్దీన్ అన్నారు. ఉన్నతి కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని ముడుమాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా స్థాయి సూపర్ సపోర్ట్ బృందం ఆకస్మికంగా సందర్శించారు. ఆనంతరం తరగతులను పరిశీలించారు. దినచర్య, పాఠ్య ప్రణాళిక, యూనిటీ ప్రణాళిక, వార్షిక ప్రణాళిక టి.ఎల్.ఎమ్ సాంకేతిక అంశాలు ఉపయోగించి పిల్లలు ఏ .బి .సి లు గ్రూపులుగా చేసి సామర్థ్యాలు పరిశీలన,ప్రశ్న జవాబుల పత్రాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నిజాముద్దీన్ మాట్లాడుతూ రాబోయే 2023-24 విద్య సంవత్సరంలో పదో తరగతి పరీక్షలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలనీ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి చదవడం, రాయడం వచ్చే విధంగా విద్యార్థులందరిపై తగిన సమయం కేటాయించాలని ఉపాధ్యాయులకు బోధనలో, పలు సూచనలు ,సలహాలు సూచించామన్నారు. పరీక్ష నిర్వహణలో ఉపాధ్యాయులకు అనుసరించాల్సిన, అందించాల్సిన , భోధన వ్యూహాలను సూచించారు. విద్యార్థులందరూ ఆరోగ్యకరమైన పోటీ తత్వంలో విద్యను అభ్యసించాలని, చదువుకుంటేనే సమాజంలో గుర్తింపు, విలువ ఉంటుందన్నారు. విద్యార్థి దశ నుంచే లక్ష్యాన్ని ఎంచుకొని, ఆ లక్ష్యం సాధించే దిశగా ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. బాగా చదువుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు తీసుకు వచ్చే విధంగా విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ సపోర్ట్ అధికారి అనీల్ గౌడ్, నారాయణ ,రామ్మోహన్, వెంకట్ రాములు, గోపాల్ , సంతోష్ ,శివ, లక్ష్మి ,రేణుక, కవిత, అపురూప, ఉపాధ్యాయు బృందం తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి వ్యాయామం ఎంతో అవసరం - మంత్రి జూపల్లి కృష్ణారావు



**కొల్లాపూర్/ నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి వ్యాయామం చేయడం అత్యంత అవసరమని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం ఉదయం కొల్లాపూర్ పట్టణంలోని మినీ స్టేడియంలో మంత్రి మార్నింగ్ వాక్ చేశారు. వాకింగ్ లో తారసపడ్డ వాకర్స్ ను పలకరించారు. వాకర్స్ తో మంత్రి కాసేపు ముచ్చటించారు. ఓపెన్ జిమ్ లో వ్యాయామం చేశారు. అనంతరం షటిల్ ఆడారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ. ప్రస్తుతకాలంలో ప్రతి ఒక్కరూ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే వ్యాయామం తప్పనిసరిగా చేయాలని అన్నారు. శారీరకంగా దృఢంగా ఉండటానికి వ్యాయాయం ఎంతో దోహదపడుతుందని, గుండె కిడ్నీ, కాలేయం, సమర్థంగా పని చేయాలంటే నడక, వ్యాయామం ఎంతో ముఖ్యమని వైద్యులు చెప్పుతున్న విషయాన్ని గుర్తు చేశారు.

## అర్హులు సద్వినియోగం చేసుకోవాలి



**ఉట్నూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం ప్రజా పాలన దరఖాస్తు మహాలక్ష్మి రైతు భరోసా గృహ జ్యోతి ఇందిరమ్మ ఇండ్లు చేయూత పథకముల కొరకు ప్రజలు లబ్ది పొందదానికి వివరాలు గ్రామ ప్రజలకు గ్రామ సర్పంచ్ రవీందర్ రెడ్డి పంచాయత్ సెక్రటరీ శివనీలా గ్రామ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ హుస్సేన్ గువ్వల రాజు బందే నవాజ్ చెన్నకేశవులు బాపురం నరసింహా కే జాఫర్ వాహబ్ ఆరిఫ్ నాసిర్ ఆధ్వర్యంలో ప్రజాపాలన దరఖాస్తు వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఆత్మీయ వీడ్కోలు సన్మానం



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 సంవత్సరాలుగా సేవలందించి రెగ్యులర్ ట్రాన్స్ఫర్‌లో భాగంగా ఎండి అబ్దుల్ హక్ (జిహెచ్ఎం) కి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సన్మానించిన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధురి, ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు సుమన్ మహారాజ్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ గవర్నర్‌గా మేడిశెట్టి రామకృష్ణ





**జడ్చర్ల మేజర్‌న్యూస్:** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ 2023 బెస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా జడ్చర్లకు చెందిన మేడిశెట్టి రామకృష్ణ ఎంపికయ్యారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో విజయభేరి అవార్డ్స్ వేడుకలను శనివారం విజయవాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ 2023 బెస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా జడ్చర్లకు చెందిన మేడిశెట్టి రామకృష్ణకు ఎంపిక చేసి బెస్ట్ డిస్టిక్ గవర్నర్ అవార్డును వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రెటరీ ఇరుకుల రామకృష్ణ అందజేశారు. అదేవిధంగా గత ఏడాది అందించిన ఉత్తమ సేవలకు గాను 2024 సంవత్సరానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ గా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన గుడిపల్లి ప్రవీణ్ ను బెస్ట్ క్యాబినెట్ సెక్రటరీగా, ఆకుతోట మధుమోహన్ బెస్ట్ క్యాబినెట్ ట్రెజరర్ గా, కందె కృష్ణ ను బెస్ట్ జోన్ చైర్మన్ గా ఎంపిక చేశారు. అంతేగాక మహబూబ్ నగర్ జిల్లా కమిటీకి 24 అవార్డ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ అర్థం శ్రీనివాసులు, జోన్ చైర్మన్ కామిశెట్టి శ్రీనివాస్, జిల్లాలోని వివిధ క్లబ్బుల అధ్యక్షులు వలకొండ చంద్రశేఖర్, వలకొండ శ్రీదేవి, చిత్తనూరి శ్రీదేవి, పోల సాయిరాం, చిదిరె శ్రీనివాసులు, నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన పథకాలకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి : కలెక్టర్ పి ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. నాగర్ కర్నూల్ మండలంలోని వనపట్ల, నాగర్ కర్నూల్ పట్టణంలోని 4వ, 5వ వార్డుల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ శనివారం సందర్శించి పరిశీలించారు. స్టాళ్లను సందర్శించి దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రజాపాలనలో మహాలక్ష్మి గృహ లక్ష్మి రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్ల చేయూత పథకాల కు సంబంధించి దరకాస్తులు చేసుకోవాలని ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు ఇవ్వనివారు గ్రామ పంచాయితీ లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గృహజ్యోతి పతకం ద్వారా 2 వందల యూనిట్ల ఉచిత విద్యుత్ చేయూత పథకం ద్వారా నెలకు4 వేల ఫించన్ దివ్యంగులకు 6 వేల పింఛన్ అందజేయనునట్లు కలెక్టర్ తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా కౌలు రైతులకు ఏడాదికి 15 వెలు ఎకరాకు అందజేస్తారని వివరించారు. అర్హులైన పథకాలకు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజలందరికీ దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఉచితంగానే దరఖాస్తు ఫారాలు లభిస్తాయని ప్రజలు ఎవరు కూడా ఇతరుల నుండి డబ్బులకు కొనుగోలు చేయకూడదని సూచించారు. కలెక్టర్ వెంట నాగర్ కర్నూలు ఎంపీడీవో కోటేశ్వర్, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ యాదయ్య గ్రామ సర్పంచ్ రజిత మన్యపు రెడ్డి, సెక్రటరీ పంచాయతి, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రాజీమార్గం రాజమార్గం : సీనియర్ సివిల్ జడ్జి ఏ శ్రీదేవి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రాజీమార్గం రాజమార్గమని సీనియర్ సివిల్ జడ్జి ఏ, శ్రీదేవి అన్నారు. శనివారం కల్వకుర్తి కోర్టులో ఏర్పాటు చేసిన మెగా లోకదాలత్ విజయవంత మైయింది, సీనియర్ సివిల్ జడ్జ్ ఎ, శ్రీదేవి చైర్మన్ గా వ్యవహరించిన లోకదాలత్ తో జూనియర్ సివిల్ జడ్జి ఎల్ కావ్య పాల్గొన్నారు. సివిల్, క్రిమినల్ కేసులతో పాటు బ్యాంకులలో వన్ టైం సెటిల్మెంట్ వలు సమస్యలను పరిష్కరించారు, లోకాదలత్ లో 384 కేసులు పరిష్కరించబడ్డాయని, అందులో బ్యాంకు కేసులు 24, మార్నింగ్ కోర్టు 170 కేసులు, జూనియర్ సివిల్ కోర్టు, సీనియర్ సివిల్ కోర్టు కోర్టులలో 7 సివిల్ కేసులు, 183 క్రిమినల్ కేసులు పరిష్కారమయ్యాయి, ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ రాజీ ధోరణితో కేసులు పరిష్కారం చొరవ చూపిన ఇరు వర్గాలను వారి అభినందించారు, కోర్టులలో కేసుల వల్ల విలువైన సమయం, డబ్బు వృధా కాదమే కాకుండా మానసిక ఆందోళన వల్ల కక్షిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. మెగా లోకాలదాత్ కు సహకరించిన బ్యాంక్ అధికారులు, పోలీసు అధికారుల సహకారం వల్ల విజయవంతమైందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరువురు న్యాయమూర్తులతో పాటు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చార్లెస్ లోక్ అదాలత్ సభ్యులు సీనియర్ న్యాయవాది వి, లక్ష్మణ శర్మ, కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, సిఐ ఆంజనేయులు ఎస్సై రమేష్, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ జెకె అరుణ్, మాదారం యూకో బ్యాంక్ మేనేజర్ ఓబుల్ కుమార్, బిఎస్ఎన్ఎల్ అధికారి వెంకటయ్య, సివిల్ క్రిమినల్ కోర్టు సిబ్బంది కేశవ్, న్యాయవాదులు వెంకటరెడ్డి, అమరేందర్, నరేందర్ రెడ్డి, కృష్ణయ్య, జమీల్, అహ్మద్, రామ్ గోపాల్, ఎస్ మల్లేష్, జయంత్ కుమార్, ప్రశాంత్, సివిల్, క్రిమినల్ కోర్టు సూపరిండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు ఈనెల 29న, నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్స్, జూనియర్స్ షూటింగ్ బాల్ జిల్లాస్థాయి ఎంపికలను నిర్వహించి, క్రీడా ప్రతిభను, క్రీడా నైపుణ్యతను ప్రదర్శించిన బాలబాలికలను, మహిళలను పురుషులను రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపిక చేసినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 31న మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ లో జరుగు రాష్ట్రస్థాయి షూటింగ్ బాలు క్రీడల్లో పాల్గొంటారని బి.గోపాలం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన మహిళలు ,బాలికలు-. బి. మల్లేశ్వరి ,ఆయేషా, వెన్నెల, మౌనిక ,శివమ్మ ,రోషిని ,అభి నయ, ప్రత్యూష. బాలికల కోచుగా ఆర్. స్వప్న పి ఈ టి, గుర్లపల్లి. రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన పురుషులు, బాలురు తిలక్ సింగ్, ఎస్. రమేష్ కుమార్, శివ చరణ్, రామకృష్ణ, తరుణ్, మోహన్, అరుణ్, వెంకటేష్, ,సాయి గణేష్, రంజిత్ సాగర్, జస్వంత్, ఏ .రంజిత్ ,ప్రజ్వల్ వీరికి కోచ్గా ఎస్. రమేష్ కుమార్ పి ఈ టి వ్యవహరిస్తారని బి.గోపాలం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తాన్ సింగ్, ప్రధాన కార్యదర్శి బి. గోపాలం, ప్రిన్సిపాల్ మురళీధర్ ఆచారి, పిఈటిలు అమ్రేష్, ఎస్.. రమేష్, రవికుమార్, స్వప్న, దామోదర్ ,ఎల్లా గౌడ్, పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేయాలి - అదనపు కలెక్టర్ మోహన్ రావు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేయాలి అని అదనపు కలెక్టర్ మోహన్ రావు మండల అధికారులకు సూచించారు.శనివారం మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో యంపీడీఓ శ్రీలత ఏపీఓ జ్యోతి యంపీటీసీ తులసీ రాం సర్పంచ్ సౌజన్య రఘు ఉప సర్పంచ్ నర్సింహా చారి ఖాజా మైనోద్దీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసమే ప్రజా పాలనకు శ్రీకారం: మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** శనివారం గండీడ్ మండలం రంగారెడ్డి పల్లి గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం గ్యారెంటీల పథకం చేయూతని అందిస్తుంది అని అన్నారు.ప్రతి ఒక్కరూ గ్యారంటీ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించాలని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.జనవరి 6 వరకు అభయ హస్తం గ్యారెంటీల అమలుకు ఆయా గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి,టిఆర్ఆర్ యువసేన అధ్యక్షులు రవీందర్ రెడ్డి,ఆర్ఐ రఘు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు మక్తల్ విద్యార్థి



**మద్దూర్ మేజర్ న్యూస్ :** ఈనెల 22న వరంగల్ జిల్లాలో జరిగిన అండర్ -17 బాలుర రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో మహాత్మ జ్యోతిరావు పూలే స్కూల్ విద్యార్థి ఎన్ శ్రీకాంత్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కబడ్డీ టీం తరఫున పాల్గొని రాష్ట్రస్థాయి ప్రథమ స్థానంలో గెలిచి వచ్చే నెల కామారెడ్డి లో జరిగే జాతీయ కమిటీ పోటీలో తెలంగాణ టీం తరఫున పాల్గొననట్లు ప్రిన్సిపల్ రాములు తెలిపారు, జాతీయస్థాయిలో పోటీలకు ఎంపికైన శ్రీకాంత్ కొడంగల్ నియోజకవర్గం మద్దూరు మండల్ చెన్నారెడ్డిపల్లి గ్రామం ఆ విద్యార్థి ని ఈ సందర్భంగా కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతి రెడ్డి గారు విద్యార్థిని అభినందించారు, ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి గారు మాట్లాడుతూ యువకులంతా క్రీడాల వైపు చూడాలని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో చెన్నరెడ్డి పల్లి ఉపసర్పంచ్ రఘుపతి రెడ్డి వెంకట్, గుండు, తదితరులు పాల్గొన్నారు

## ప్రజాపాలనని సద్వినియోగం చేసుకోండి



**కల్వకుర్తి మేజర్ న్యూస్.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 28 నుండి జనవరి 6 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ సత్యం తెలిపారు. శనివారం ప్రజాపాలన కార్యక్రమానికి సంబంధించి వివిధ వార్డులలో ఏర్పాటు చేసిన కేంద్రాలను పర్యవేక్షించడం జరిగింది, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా దరఖాస్తులను స్వీకరించాలని సిబ్బందికి సూచించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం, పుర కమిషనర్ ఆశ్రీత్ కుమార్, సిబ్బంది, తదితరులు ఉన్నారు

## ఆకట్టుకున్న దివ్యాంగుల కళారూపాలు




**పాలమూరు మేజర్న్యూస్** తెలంగాణ ట్రెడిషనల్ డ్యాన్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి డ్యాన్స్ పోటీల్లో జిల్లా కేంద్రంలోని బ్రహ్మ మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల విద్యార్థులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దివ్యాంగులు ప్రదర్శించిన కళారూపాలు ఎంతో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు గౌతమ్ నవాచారి కృష్ణవేణి గౌతమ్ ఆచార్య సినిమాలోని మెగాస్టార్ చిరంజీవి పాటకు డ్యాన్స్ చేసి ఆలరింప చేశారు. అనంతరం సత్య మాస్టర్ చేతుల మీదుగా ప్రథమ బహుమతి అందుకున్నారు. కార్యక్రమంలో రమేష్ మాస్టర్ ,పూసపాటి వైష్ణవి, బ్రహ్మ మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల వ్యవస్థాపకులు గన్నోజి చంద్రశేఖర్ ధూమ్ డాన్స్ అకాడమీ మాస్టర్ అజీమ్ పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని బొందల్ కుంట( నర్సిరెడ్డి పల్లి) గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభయహస్తం ఆరు గ్యారెంటీల ప్రజా పరిపాలన కార్యక్రమం నిర్వహించి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది అని యంపీటీసీ బలరాం రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డి ఏ ఓ, జాన్ సుధాకర్, యం పి ఓ, రెహమత్, సర్పంచ్ అనిత, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, అంగన్వాడి టీచర్ వి.ఏ.ఓ సౌజన్య, ఆశా కార్యకర్తలు పారజనా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మఖ్తల్ పట్టణంలో అయోధ్య శ్రీరామమందిర పూజిత అక్షింతలు ఊరేగింపు

**- జనవరి 22న భవ్య రామమందిర ప్రారంభోత్సవాన్ని పండగలా జరుపుకోవాలి - మఖ్తల్ ఖండ ప్రభారీ కావలి వెంకటేష్**







**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో గడప గడపకు శ్రీరామ మందిర పూజిత అక్షతల వితరణలో భాగంగా మఖ్తల్ పట్టణానికి చేరిన అయోధ్య రామమందిర పూజిత అక్షతలను మఖ్తల్ పట్టణ పురవీధుల గుండా ఊరేగింపుగా శోభాయాత్ర నిర్వహించడం జరిగింది. భజనలు కోలాటం చెక్కభజనలతో అంగరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో మక్తల్ మున్సిపాలిటీ 16 వార్డులకు చెందిన ప్రజలు హిందూ ధార్మిక సంఘాల , వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. హిందూ సమాజం యొక్క వీరోచిత పోరాటం వలన హిందూ స్వాభిమాన సంకేతమైన శ్రీ రాముని భవ్య మందిర నిర్మాణం పూర్తయిన తరుణంలో జనవరి 22న విశేషంగా భవ్య రామమందిర ప్రారంభోత్సవం ఉంటుందని దాన్ని ప్రతి ఒక్కరు తిలకించాలని కోరారు. రామ మందిరం నిర్మాణం కోసం హిందూ సమాజం శక్తికి మించిన సమర్పణ చేసినదని నేడు ఆ రాముడి ఆశీస్సులే అక్షితల రూపంలో మన ఇంటికి వస్తున్నాయని ప్రతీ హిందుబంధువు వాటిని మహాప్రసాదంగా స్వీకరించాలని అన్నారు. శ్రీరామ మందిర నిర్మాణం కోసం సుదీర్ఘ పోరాటంలో పాల్గొని హిందు బంధువులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. పురవీధుల గుండా శోభాయాత్ర అనంతరం శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో మఖ్తల్ పట్టణంలోని 16 వార్డులకు సంబంధించిన వారికి అక్షతల కలశాల పంపిణీ చేశారు. జనవరి 1 వతేది నుండి 15 వతేదీలోపు ప్రతీ గడపకు రామమందిర అక్షతల వితరణ పూర్తవుతుందని అన్నారు. జనవరి 22వతేది ఆలయ ప్రారంభోత్సవ వేడుకల సందర్భంగా దీపావళి వెలుగులతో బాణాసంచా కాల్చి ఒక పండుగ వాతావరణాన్ని తలపించేలా కార్యక్రమం నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య, రాజుల ఆశిరెడ్డి, కల్లూరి నాగప్ప, మల్లిఖార్జున్, కర్మచారి హనుమంతు, తిరుపతి శ్రీనివాసులు, దుకాణం ఆశప్ప, నర్సింహ, మహేష్ సాగర్, మంజునాథ్, బాల్‌రాజ్ ఆర్య, నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా ప్రజలకు అందజేయాలి:ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**ముసాపేట మేజర్న్యూస్:** మూసాపేట్ మండలం వేముల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామ సభలో శనివారం ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి (%+వీ=%) పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో ప్రచారంలో భాగంగా తెలిపిన 6 పథకాల గురించి ఎవరు అధైర్య పడవద్దని కచ్చితంగా త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను చేకూరుస్తుందని తెలిపారు. మొదటిది ప్రమాణ స్వీకారం చేసిన రెండు రోజులకే సీఎం రేవంత్ రెడ్డి ఆరోగ్యశ్రీ మహిళలకు ఉచిత బస్సు నెరవేర్చారు. మిగతా హామీలు కూడా తొందరలోనే నెరవేరుస్తామని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు ఫామ్ నింపి అధికారులకు ఇవ్వాలని తెలిపారు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు స్థానిక ఎంపీటీసీ యాట సత్యనారాయణ మాజీ జెడ్పిటిసి సభ్యులు బాల నరసింహులు, వేముల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాట సుధాకర్, సత్తన్న, నరసింహులు, నాగేష్, రెడ్డి మరియు వేముల గ్రామ సర్పంచ్ అరుణమ్మ కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మదర్ థెరీసా విగ్రహ ఆవిష్కరణ

**- కళాశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తాను**

**- డీసీసీ అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ**





**అచ్చంపేట అర్బన్ మేజర్న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన మదర్ తెరిసా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డీసీసీ అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొనడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభువర్దన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ బాలికల జూనియర్ కళాశాలలో మాతృమూర్తి మదర్ థెరిస్సా విగ్రహావిష్కరణ ఏర్పాటు చేయడం చాలా సంతోషం అని మదర్ తెరిసా సేవలను కొనియాడుతూ ఆమె చేసినటువంటి సేవా కార్యక్రమాలు గురించి విద్యార్థులకు వివరించారు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అదనపు గదుల నిర్మాణం చేయడం జరిగింది మళ్లీ ఇప్పుడు కూడా పాతబడ్డ తరగతి గదులను కూల్చి కొత్తగా అదనపు గదుల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు కళాశాల అభివృద్ధికి చేయూత అందించాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభువర్ధన్ రెడ్డి కోరారు ఈ సందర్భంగా అమ్రాబాద్ జెడ్పిటిసి డాక్టర్ చిక్కుడు అనురాధ జన్మదిన సందర్భంగా అధ్యాపక బృందం విద్యార్థులు కలిసి బర్త్ డే సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది నాయకులు గౌరీ శంకర్. రాజేందర్. సునీత కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న రాజమురయా జాతర

**- జర్నలిస్టులను సన్మనిచిన ఆలయ చైర్మన్ ఈవో అర్చకులు**



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం చిన్న రాజమూరు శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్న సందర్భంగా శనివారం నాడు అంజనీపుత్ర ఆంజనేయస్వామిని దర్శించుకునేందుకు జిల్లా నలుమూలల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ఆలయం లోని ప్రత్యేక పూజలు నిర్వహించి మూకులు.చెల్లించుకుంటున్నారు పిల్ల పాపలతో కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలోని సత్యనరయన వ్రతం దాసంగాలు ఏర్పాటు చేసుకుని స్వామి వారికి నైవేద్యంగా స్వీకరిస్తున్నారు. కుటుంబ సభ్యులు తో కలిసి ఆలయం ముందు యాత్రికులు సెల్ఫీ ఫోటోలు దిగుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ చైర్మన్ ఈవో అర్చకులు. స్వామివారిని దర్శించుకునేందుకు వస్తున్నటువంటి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అన్ని ఏర్పాట్లను చూసుకుంటున్నామని వారు తెలిపారు. రాజమూర్ అంజనేయ. బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం నాడు దేవరకద్ర మండల జర్నలిస్టులు స్వామివారిని దర్శించుకుని ఆలయంలోని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ చైర్మన్ ఈవో అర్చకులు వారిని గుర్తించి జర్నలిస్టుల సేవలు మరువలేనివని వారు కొనియాడారు అనంతరం వారిని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు..

## మాంటిసోరి పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తా : ఎమ్మెల్యే మెగా రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్:** గోపాలపేట మండల కేంద్రంలోని మాంటిసోరి పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తా అని వన పర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు మండల పరిధిలోని తొలకరి చినుకుల పాఠశాల లో గత 15 రోజులుగా అంగన్వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు చిన్నారుల చదువు కోసం తాను ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు పాఠశాల నిర్వాహకురాలు పరిమళ మాట్లాడుతూ తన పాఠశాలలో రెండున్నర సంవత్సరాల నుండి 10 సంవత్సరాల బాలబాలికల కు విద్యతోపాటు నైపుణతో కూడిన విద్యను నేర్పిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సత్య శిలా రెడ్డి శివన్న నాగ శేషు యాదవ్ ఎండి బాలపేరు మేస్త్రి బాలయ్య జైపాల్‌రెడ్డి రాములు యాదవ్ తదితరులున్నారు

## అభయహస్తం దరఖాస్తుల వెల్లువ



**పానగల్ (మేజర్ న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న 6 గ్యారంటీలను లబ్ది పొందేందుకు గ్రామాలలో అభయహస్తం కోసం దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. పానగల్ మండలంలోని దావాజ్ పల్లి దావూద్ ఖాన్ పల్లి గోప్లాపూర్ గ్రామాలలో మూడవరోజు శనివారం ప్రజా పాలన గ్రామ సదస్సులు నిర్వహిం చి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. గోప్లాపూర్ గ్రామంలో ఇన్చార్జి ఎంపీడీవో రఘురాం, దావుత్‌ఖాన్ పల్లి గ్రామంలో తహసిల్దార్ రామ్ భాయ్, దావాజిపల్లి గ్రామంలో మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ ల ఆధ్వర్యంలో గ్రామసభలు కొనసాగాయి. గోప్లాపూర్ గ్రామంలో సర్పంచ్ వంగలి రాణి దశరథం, రైతు సమన్వయ సమితి మాజీ గ్రామ అధ్యక్షుడు సురభి పుల్లారావులు దరఖాస్తులు చేసుకునే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దగ్గరుండి పర్యవేక్షణ చేశారు, మండలంలోని మూడు గ్రామాల్లో జరిగిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి రెహమాన్ పర్యవేక్షించారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు : బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన, అభయ హస్తం ఆరోగ్యారంటీలు అర్హులందరికీ అందుతాయని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని తాండ్ర గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నట్లు విజయకుమార్ రెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఎల్లమ్మ, గోలి సుదర్శన్ రెడ్డి, జయసింహారెడ్డి, హన్మంత్ రెడ్డి, మల్లేష్ గౌడ్, అశోక్, నందు, శ్రీను, హరీష్, సందీప్, పరుశరామ్, పాండు, రామస్వామి, బండి సుదర్శన్, రాజు, అరుణ్, బాల్ జంగయ్య, బాలస్వామి, మల్లేష్, రమేష్, ప్రసాద్, అల్లాజీ, కళ్యాణ్, నరేష్, తదితరులు ఉన్నారు.

## ఆరుగ్యారెంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్



**దామరగిద్ద మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ శనివారం మండల పరిధిలోని ముస్తపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన కార్యక్రమంలో హాజరై దరఖాస్తులను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ ప్రగతి పథం కార్యక్రమమైన ఆరు ప్రజా సంక్షేమ పథకాలను వినియోగించుకునేలా అన్ని ఖాళీలు పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తుల సంఖ్య తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సత్వర న్యాయం కోసం లోక్‌అదాలతో న్యాయం పొందవచ్చు

### - లోక్ అదాలత్‌తో అంతిమ తీర్పు - చైర్మన్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ సేషన్ న్యాయమూర్తి డి రాజేష్ బాబు



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జాతీయ లోక్ అదాలత్ పథకంను అమలు చేయడం జరుగుతుందని, ఈ పథకం ద్వారా చిన్న తరహా కక్షిదారులు రాజీ పడి కేసు లేకుండా చేసుకునే అవకాశం ఉందని చైర్మన్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ సేషన్ న్యాయమూర్తి డి రాజేష్ బాబు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టుహాల్లో ఏర్పాటు చేసిన జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమంలో న్యాయమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్‌అదాలత్ ద్వారా 30.12.2023 నాడు 10,586 సివిల్%ఽ% క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించబడ్డాయని, కోర్టు జరిమానల ద్వారా 91లక్షల 83 వేల 448 రూపాయలు సమకూరినవని తెలిపారు. భారత రాజ్యాంగ న్యాయ చట్టాలు బ్రిటిష్ కాలంలోనివని సమకాలీన సందర్భంకుగాను భారత ప్రభుత్వం నూతన చట్టాలను కూడ అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని చెప్పారు. ఈ నూతన చట్టాల వలన సత్వర న్యాయము, కఠినమైన శిక్ష లు అమలు అయ్యే అవకాశం ఉందని తెలిపారు. రాజీ అనేది రాజమార్గముగా పరిగణనలోకి తీసుకోవాలని, చట్టంతో ముడిపడిన సమస్యలు, ఆస్తి తగాదాలు, దాంపత్య వివాదాలు పరిష్కరించుకునే సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించి కేసులు పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు. చిన్న చిన్న సమస్యలన్యాయము అదాలత్ ద్వారా నే శాశ్వతముగా పరిష్కారం అవుతుందన్నారు. రచ్చబండ వద్ద చెప్పే న్యాయానికి చట్టబద్దత లేదని గట్టు, గెట్టు పంచాయతీలను కోర్టుల ద్వారానే రాజీపడాలని తెలిపారు. ఇరువురు కక్షిదారులకు లోక్ అదాలత్‌లో అంతిమ తీర్పు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. సామాన్య ప్రజలకు సత్వర న్యాయము అందించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని చెప్పారు. రాజ్యాంగంలోని అర్టికల్ 39 ప్రకారము సామాన్యులకు ఉచిత న్యాయము అందజేయడం జరుగుతుందన్నారు. ప్రజలు న్యాయవాదులు పోలీసుల కృషి వల్ల కేసుల మాఫీ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. పట్టుదలకు పోయి సుదీర్ఘ కాలం పాటు న్యాయస్థానం చుట్టు తిరగడం సరికాదని తెలిపారు. మహిళలకు టి ఎస్ ఆర్ టి సి బస్సులలో ఉచిత ప్రయాణము వర్తింపజేసినట్లు ప్రభుత్వం కూడ జాతీయ లోక్ అదాలత్ పథకం అమలు చేస్తుందని అర్హులైన కక్షిదారులు వినియోగించుకోవాలని తెలిపారు. బ్యాంక్ లలో న్యాయవాదులకు, పోలీసులకు ఋణాలు మంజూరు చేయాలని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు సెటిల్మెంట్ చేసుకోవడం వలన సమయం కలిసివస్తుందని, డబ్బులు కూడా ఆదా అవుతుందని తెలిపారు. భారత్ రాజ్యాంగం చట్టాలను ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ సమసమాజ సంక్షేమం కోసం పాటు పడాలని అన్నారు. బ్యాంక్‌లలో తీసుకున్న రుణాలను ప్రతి సకాలంలో చెల్లించాలని, ఎగవేత ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తుందని గుర్తు చేశారు. జిల్లా ప్రజలకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్ కర్నూల్ న్యాయమూర్తిని సభిత మాట్లాడుతూ రూ. 3 లక్షల కంటే తక్కువ ఆదాయం గల కక్షిదారులు లోక్ అదాలత్ పథకం ద్వారా సత్వర న్యాయము పొందవచ్చునని తెలిపారు. చిన్నచిన్ని కేసుల కోసం జిల్లా, హైకోర్టు, సుప్రీంకోర్టు లకు తిరగడం వలన సుదీర్ఘ సమయం పట్ట వచ్చునని చెప్పారు. క్షణికావేశంలో చెసిన పొరపాటు వంటి చిన్న కేసులను లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, సివిల్ లావాదేవీలు వంటివి లోక్‌అదాలత్‌లో పరిష్కారం చేసుకోవచ్చునని తెలిపారు. ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పి.మౌనిక మాట్లాడుతూ సత్వర న్యాయము కోసం లోక్ అదాలత్ లో ఉచిత న్యాయ సేవలు పొందవచ్చునని తెలిపారు. శాశ్వతముగా కేసుల కొట్టి వేతకై ఈ పథకం ను ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ పర్వత్ రెడ్డి, సిబ్బంది సూపరింటెండెంట్ దేవిక, సిబ్బంది కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో లేడీస్ కార్నర్ దగ్ధం

### - పిల్లల చదువుల ఖర్చు భరిస్తా - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్ :** వనపర్తి జిల్లాకేంద్రంలో గురువారం రాత్రి షార్ట్ సర్క్యూట్ లేడీస్ కార్నర్ దగ్ధమైంది. దీంతో ఓ మహిళ జీవనోపాధి కోల్పోయింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. షార్ట్ సర్క్యూట్ కు కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఉన్నలేడీస్ కార్నర్ పూర్తిగా కాలిపోయి సర్వం కోల్పోయిన కుటుంబానికి తాను అండగా నిలబడతానని వనపర్తి ఎమ్మెల్యే ఆ కుటుంబానికి భరోసానిచ్చారు. మూడేళ్ల కిందట భర్త మరణించడంతో కొల్లాపూర్ పట్టణం నుంచి వనపర్తి పట్టణానికి వచ్చి వల్లబ్ నగర్ పాత ఎల్ఐసి బిల్డింగ్ సమీపంలో లేడీస్ కార్నర్ ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తుంది. షాపు కాలిపోవడంతో ఆకుటుంబం ఒక్కసారిగా సర్వం కోల్పోయింది. అయితే, ఎమ్మెల్యేలు సంఘటన స్థలం నుంచి అధికారులతో మాట్లాడి ప్రభుత్వం పరంగా అన్ని సహాయ సహకారాలను ఆ కుటుంబానికి అందించాలని ఆయన ఆదేశించారు. అధైర్య పడొ ద్దని కుటుంబానికి కావలసిన సహకారాన్ని అందిస్తూ పిల్లల చదువులకు కావలసిన ఖర్చులన్నీ తాను చూసుకుంటానని వారికి ఆయన హామీ ఇచ్చారు. తక్షణ సహాయంగా ఆయన ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, లక్కాకుల సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## మాంటిస్సోరిలో ఘనంగా జరిగిన ఇంగ్లీష్ నైట్ ప్రోగ్రామ్ వేడుకలు




**అలంపూర్ మేజర్‌న్యూస్:** స్థానిక అలంపూర్ మాంటిస్సోరి పాఠశాలలో వింటర్ ఫస్ట్ వేడుకలలో భాగంగా రెండవ రోజు ఇంగ్లీష్ నైట్ ప్రోగ్రాము నిర్వహించాము. ఈరోజు కార్యక్రమము ఇంగ్లీష్ నైట్ ను ప్రిన్సిపల్ పి.నాగలక్ష్మీ, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని స్వాగతం పలుకుతూ చేసిన జ్యాయ్ టు వరల్డ్ నృత్యం అందరినీ ఆకట్టుకున్నది. ఈ వేడుకలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ఇంగ్లీషులో బిలివర్ ,వి ఆర్ డౌన్, కం ఆన్ కం వన్ టర్న్ దా రేడియో ఆన్ , డ్రీమర్స్ , థిస్ ఇస్ అవర్ టైం , బోన్స్ , చీప్ థ్రిల్స్ నృత్యాలు ఎంతో అద్భుతంగా ప్రదర్శించారు. అలాగే ఈ వేడుకలో ఫోర్ సీజన్స్, హూ ఈస్ హ్యాపీ, వాల్యూ ఆఫ్ యువర్ లైఫ్, షాడో, క్రేజీ స్టోరీ, ధృవ తార, సైన్స్ ఆర్గన్స్ , మర్చంట్ ఆఫ్ వెనిస్ , ఏకలవ్య మొదలైన నాటికలు కార్యక్రమాన్ని ఎంతగానో ఆకర్షించాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి. నాగలక్ష్మి గారు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా సాంస్కృతిక విలువలతో పాటు ,ఆధునికతను కూడా స్వీకరించాలని తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ కె. యన్. వి రవి ప్రకాశ్ గారు మాట్లాడుతూ నృత్యాలలో చక్కని ప్రదర్శన కనపరిచారని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో విజయవంతం చేసిన విద్యార్థులను ,ఉపాధ్యాయులను డైరెక్టర్ కె.యన్.వి. రవి ప్రకాశ్ గారు, ప్రధానోపాధ్యాయురాలు పి నాగలక్ష్మి అభినందించారు. ఈ కార్యక్రమం జాతీయ గీతాలాపనతో ముగిసింది.

## షార్ట్‌సర్క్యూట్‌తో ఉపాది కోల్పోయిన బాధితురాలికి 10వేల ఆర్థిక సహాయం చేసిన గౌడ సంఘం



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం వల్లభ్ నగర్ (23 వ వార్డు) కాలనీ లో మణిదీపిక లేడీస్ కార్నర్, జనరల్ స్టోర్స్ శుక్రవారం రాత్రి షాట్ సర్క్యూట్ కారణంగా కాలిపోయింది. దీంతో అగ్నిప్రమాదంలో షాప్ లోని సుమారు 6 లక్షల విలువైన సామాన్లు పూర్తి గా దగ్ధం అయ్యి బూడిదైంది. ఈ విషయం తెలుసుకున్న గౌడ సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు బండారు శ్రీనివాస్ గౌడు లేడీస్ కార్నర్ యజమాని స్వప్నకు పది వేల ఆర్థిక సహాయం చేశారు. గత మూడేళ్ల కిందట భర్తను కోల్పోయిన స్వప్న లేడీస్ కార్నర్ నడుపుకుంటు తన పిల్లల పోషించుకుంటుందని శ్రీనివాస్ గౌడు చెప్పారు. అదే విధంగా ప్రభుత్వం తరపున సాయం చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి తీసుకపోతామని ఆయన చెప్పారు. ఆయనతో పాటు గౌడ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పలస కృపానందం గౌడ్ , గౌడ సంఘం జిల్లా గౌరవ సలహాదారులు అక్కి జనార్దన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రామన్ గౌడ్ గౌడ్, గౌడ యువజన సంఘం కార్యదర్శులు డి నరేందర్ గౌడ్, రాజు గౌడ్, గౌడ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### - ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్** :ప్రజలు తమ సమస్యలను ప్రజావా ణికి హాజరై వినతుల రూపంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకొ చ్చేందుకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ప్రజావాణి ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని డీసీసీ అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు శనివారం ఉదయం అచ్చంపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ (క్యాంప్ ఆఫీసులో) నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి తరలివచ్చిన అచ్చంపేట నియోజకవర్గం ప్రజలు ప్రజావాణి కార్యక్రమంలో ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత శాఖ అధికారులకు సూచించారు కార్యక్రమంలో అధికారులు. ప్రజాప్రతినిధులు గౌరీ శంకర్. రాజేందర్ ప్రజలు పాల్గొన్నారు

## అభయహస్తం పథకాలకు దరఖాస్తుల స్వీకరణ

### - తాసిల్దార్ ఎండి ఇక్బాల్, ఎంపీడీవో రవి నారాయణ



**చిన్నంబావి మేజర్ న్యూస్:** మండలపరి ధిలోని బెక్కెం గ్రామంలో గ్రామ సర్పంచ్ పద్మమ్మ, తాసిల్దార్, ఎంపీడీవో మరియు పంచాయతీ సెక్రెటరీ నా ఆధ్వ ర్యంలో తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన అటువంటి అభయ హస్తం పథకంలో భాగంగా ఆరు గ్యారెంటీ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. తాసిల్దార్ ఇక్బాల్ మరియు ఎంపీడీవో రవి నారాయణ మాట్లాడుతూ డిసెంబర్ 28 నుండి ప్రారంభమైన ఈ ఆరు గ్యారెంటీ దరఖాస్తులను జనవరి 6తేదీ వరకు ప్రజలు అందరూ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మమ్మ తో పాటు ఉప సర్పంచ్ సుగుణమ్మ, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, అంగన్వాడి సూపర్వైజర్ ఆసియా బేగం, పంచాయతీ కార్యదర్శి ఎం డి ఖలీద్, విద్యుత్ శాఖ ఏఈ, అంగన్వాడి టీచర్లు జయమ్మ, పుష్పాలత, ఆశా కార్యకర్తలు సుజాత, వైద్య సిబ్బంది రాధిక, మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుడికి మృతికి సంతాపం



**పానగల్ (మేజర్న్యూ స్):** మండల పరిధి లోని బుసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికు డు చారగొండ వెంక టయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు మండల రాజు శనివారం బుసిరెడ్డిపల్లి గ్రామానికి చేరుకొని గ్రామపంచాయతీ కార్మికుడు వెంకటయ్య మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనారోగ్యంతో మృతి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు వెంకటయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మండ్ల రాజు కోరారు. స్థానిక సర్పంచ్ సింధుజ వాల్మీకి నాయుడు కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారం తో ప్రభుత్వ పరంగా వెంకటయ్య కుటుంబాన్ని ఆదుకునేందుకు కృషి చేస్తామని సర్పంచ్ సింధుజ తెలిపారు. వెంకటయ్య మృతదేహానికి నివాళులు అర్పించిన వారిలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము. గ్రామపంచాయతీ కార్యదర్శి కృష్ణమ్మ. గ్రామపంచాయతీ కార్మికులు ఉన్నారు.

## ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోండి - మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ



**అల్లంపూర్ మేజర్న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కొరకు ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టిన పథకాలలో ఎవరు అర్హులు ఉంటే అట్టి పేద ప్రజలు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమన్నారు. శనివారం రోజు అల్లంపూర్ మున్సిపాలిటీలోని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో చైర్పర్సన్ మనోరమ మాట్లాడుతూ 5,6, వార్డులలో ప్రజా పాలన సమావేశాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న అభయ హస్తం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మూడవరోజు ఐదవ వార్డులోని సొంత మార్కెట్ దగ్గర మరియు ఆరవ వార్డు లోని నేతాజీ విగ్రహం దగ్గర కౌన్సిలర్లు లక్ష్మీదేవి అమ్మ సుష్మ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని ప్రజా పాలన సభలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అల్లంపూర్ మున్సిపాలిటీలోని ప్రతి వార్డులలో దరఖాస్తులను ఏ ఒక్క మహిళలు పురుషులు తమ సొంతంగా జిరాక్స్ సెంటర్లలో డబ్బులు పెట్టి తెచ్చుకోవద్దని మున్సిపాలిటీ ఆధ్వర్యంలోనే ఉచితంగా దరఖాస్తులను ఆయా వార్డులలో అందజేయడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు 6 గ్యారంటీలకు సంబంధించిన పథకాలను దరఖాస్తులలో నమోదు చేసుకొని వారి యొక్క జిరాక్స్ పత్రాలను దరఖాస్తు తో పాటు సమర్పించుకోవాలని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య తెలిపారు. ప్రతి ఒక్క లబ్ధిదారుడు దరఖాస్తు చేసుకొని సందర్భంలో దరఖాస్తు ఫారాలలో ఎలాంటి తప్పులు లేకుండా సక్రమంగా దరఖాస్తు పూర్తి చేసి ఆయా వార్డులలో నిర్వహించే ప్రజా పాలనలో అధికారులకు అందజేయాలని కమిషనర్ కోరారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఎవరికైనా ఎలాంటి అనుమానాలు ఉన్న ముందుగా ప్రజా పాలనలో ఉండే అధికారులను సంప్రదించి వారి యొక్క సమస్యలను అనుమానాలను విన్నవించుకున్న తర్వాత దరఖాస్తు పూర్తి చేసి అధికారులకు అందజేయాలని కమిషనర్ మున్సిపల్ పరిధిలోని ఉన్న లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు వెంకటరామయ్య శెట్టి మైనార్టీ నాయకులు రుక్మద్దీన్ మున్సిపల్ ఏఈ మేఘనాథ్ గౌడ్ పిఏసిఎస్ చైర్మన్ మోహన్ రెడ్డి అహ్మద్ షరీఫ్ మున్సిపల్ సిబ్బంది షరీఫ్ అహ్మద్ నారాయణ రామచంద్రుడు నరసింహ మద్దిలేటి మెప్మా సిబ్బంది ధనుంజయ బాలరాజు సుంకన్న రమేష్ అంగన్వాడి టీచర్లు ఆశ కార్యకర్తలు పోలీస్ సిబ్బంది సుంకన్ బాబు వెంకటేశ్వర్లు వీరన్న తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు ఎల్లవేళలా సమస్యల పరిష్కారం కొరకు పోరాడుదాం... కాంగ్రెస్ యువ నాయకుడు శేఖర్.. అల్లంపూర్ మున్సిపాలిటీలోని ప్రజల సమస్యల కొరకు ఎల్లవేళలా పరిష్కరించడానికి నేను ముందు ఉంటానని కాంగ్రెస్ యువ నాయకుడు శేఖర్ అన్నారు. అల్లంపూర్ మున్సిపాలిటీలోని సంత మార్కెట్ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా సంత మార్కెట్లోని ప్రజలు అనేక సమస్యలతో ఎదుర్కొంటున్నారని తాజాగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేద ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. అధికారం చేపట్టిన తక్షణమే ఏఐసీసీ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ సోనియా గాంధీ మల్లికార్జున్ కార్ గేమ్ అల్లంపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాలతో రాష్ట్ర ప్రజలకు ఆరోగ్యానికి వెంటనే అమలు చేయడం జరుగుతుందని అన్నారు. పేద ప్రజల కొరకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేసిన ఆరు గ్యారెంటీలలో వారి వారి వార్డులలో ఏర్పాటుచేసిన ప్రజా పాలనలో ప్రజలకు కావలసిన పథకాలను దరఖాస్తులు నమోదు చేసుకొని వారి వారి యొక్క దరఖాస్తులను ఆయా కాలనీలో ఏర్పాటుచేసిన ప్రజా పాలనలో అధికారులకు అందజేయాలని కోరారు.

## మహర్షి వాల్మీకి జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలి

### - వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** మహర్షి వాల్మీకి జయంతిని జాతీయ అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు,ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి నాయుడులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అయోధ్య ఎయిర్పోర్టుకు 'మహర్షి వాల్మీకి ఎయిర్పోర్టు'గా నామకరణం చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి తెలంగాణ వాల్మీకి సంఘం తరపున వారు ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఉత్తరప్రదేశ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ అయోధ్య ధామ్'గా కొత్త పేరు ప్రకటించినప్పటికీ తిరిగి 'మర్యాద పురుషోత్తం శ్రీరామ్ అయోధ్య అంతర్జాతీయ విమానాశ్రయం' గా పేరు మార్పు చేసి నేడు కొత్తగా మహర్షి వాల్మీకి విమానాశ్రయాన్ని గా ప్రారంభించనున్న సందర్భంగా మోడీ కి ఆయనకు కృతజ్ఞతలతో పాటు శుభాకాంక్షలు తెలుపారు. జనవరి 22న జరుగుతున్న అయోధ్య రామ మందిర విగ్రహం ప్రతిష్ట భాగంలో అలాగే అయోధ్య రామమందిరంలో శ్రీమహర్షి వాల్మీకి మందిరాన్ని కూడా నిర్మించాలని కోరారు. వచ్చేనెల జరిగే పార్లమెంట్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం వాల్మీకి బోయ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వాల్మీకి జయంతిని జాతీయ సెలవు దినంగా అధికారికంగా ప్రకటించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, వాల్మీకి సంఘం టౌన్ కార్యదర్శి ఎర్ర రవి నాయుడు, జిల్లా కార్యదర్శి బుసిరెడ్డి స్వామి, గణేష్ నాయుడు తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడానికి అధికార యంత్రాంగం : కలెక్టర్ తేజస్ నందాలాల్




**గోపాలపేట మేజర్న్యూస్:** రాష్ట్రప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న ఆరు గ్యారెంటీలను అమలుపరిచేందుకు క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజ నందాలాల్ అన్నారు శనివారం నాడు మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ పథకాలు అమరుపరిచేందుకు ప్రజల వద్దకే అధికార యంత్రాంగం వచ్చిందని దరఖాస్తులు స్వీకరించేందుకు ఆరో తేదీ వరకు సమయం ఉన్నదని తెలిపారు దరఖాస్తు ఫారాలు కొరతలేదని ఆందోళన పడవద్దని తెలిపారు బుద్ధారం గ్రామంలో ఇప్పటివరకు 850 దరఖాస్తులు వచ్చాయి అనితెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల హామీని కచ్చితంగా అమలు పరుస్తామని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు శనివారం మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే రెండు హామీలు నెరవేర్చడం జరిగిందని మిగిలిన హామీలను అర్హులైన ప్రతి లబ్ధిదారులకు అందించేందుకు ప్రజల వద్దకే అధికారులు వచ్చి ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు ఇప్పుడు ఇచ్చే దరఖాస్తులను అధికారులు పరిశీలించి అర్హులందరికీ వంద రోజుల్లో మంజూరు చేయడం జరుగుతుందన్నారు జనవరి 6తో ముగిసిపోదు అని ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రజల సమస్యలు దరఖాస్తు రూపంలో తీసుకొని పరిష్కరించడం జరుగుతుందని వివరించారు పేద ప్రజల సమస్యలు పరిష్కరించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ ఉందని తాను ఎమ్మెల్యేగా సమస్యలు పరిష్కరించేందుకు సేవకుడిలా పని చేస్తానని అన్నారు ఎన్నికల ముందు ఈ గ్రామ సెంటర్లో హామీ ఇచ్చారని ఆ హామీలను కచ్చితంగా నెరవేరుస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసులు ఎంపీడీవో యువసేనప్ప సర్పంచ్ పద్మమ్మ ఎంపిటిసి శ్రీదేవి కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి రెడ్డి తదితరులున్నారు

## లోక్ అదాలత్‌లో అన్ని కేసులు పరిష్కారం - జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్ :** లోక్ అదాలత్ ద్వారా అన్ని రకాల కేసులు పరిష్కారం చేసుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి పాపిరెడ్డి అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా లోక్ అదాలతో నిర్వహిస్తున్నామని రాజీ అయ్యే అన్ని రకాల కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. మొత్తం 38 36 5 కేసులు పరిష్కారం అయినట్టు తెలిపారు. జిల్లా కోర్టులో ఆరు బెంచిలు జడ్చర్ల కోర్టులో ఒక బెంచీలో నిర్వహించిన కార్యక్రమంలో నాలుగో అదనపు జిల్లా న్యాయమూర్తి వై .పద్మ ,ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి సంధ్యారాణి, జూనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి చైతన్య అంగరి, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వడ్డే హరికుమార్, మూడవ అదనపు సివిల్ జడ్జి నిహారిక జుట్టూర్ పాల్గొన్నారు.

## అమ్మ వారి అనుగ్రహం అందరి మీద ఉండాలి - ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ గ్రామీణ మండలం, రామచంద్రాపురం గ్రామంలో జరిగిన జాతరలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి పాల్గొని, శ్రీ శ్రీ శ్రీ కాళికాదేవి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మ వారి అనుగ్రహం అందరికీ ఉండాలి అని, రానున్న సంవత్సరం సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. దేవాలయ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్‌పి వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డి, మాధవ రెడ్డి, సుధాకర్ రెడ్డి, గోవింద్ యాదవ్, వీరన్న, వెంకట్రాములు, వెంకటయ్య, కృష్ణహరి, దేవాలయ ధర్మకర్త కురువ శ్రీను, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సుంకిరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని హైదరాబాదులోని ఆయన నివాసంలో శనివారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కి ప్రత్యేక దృష్టిసారించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

## డీఈఓ రవీందర్‌పై ఎంఎల్ఏకు పిర్యాదు



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** విద్యాశాఖలో అవినీతికి పాల్పడుతున్న మహబూబ్ నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రవీందర్ పై శాఖపరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని శనివారం నాడు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి గ్రాడ్యుయేషన్ అధ్యక్ష సభ్యులు ఫిర్యాదు చేశారు .అవినీతి అక్రమాలపై ఎంక్వరీ చేసి సొమ్ము రికవరి చెయ్యాలని ఎమ్మెల్యే కు ఫిర్యాదు చేశారు. గతంలో నారాయణపేట, వనపర్తి జిల్లాలలో విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహించి అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎంక్వయిరీ చేయించి , అవినీతి అధికారులను ఉపేక్షించేదే లేదని అన్నారు. కచ్చితంగా పేద విద్యార్థులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. కార్యక్రమం లో గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ సెక్రెటరీ నల్లవెల్లి భరత్, బంజారా గిరిజన సంఘం రాష్ట్ర ఇంచార్జ్ సంతోష్ రాథోడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రావన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎమ్ఆర్ బియ్యాన్ని ఎఫ్సిఐకి అందించని మిల్లులపై ..

# క్రిమినల్ చర్యలు తీసుకోండి

### - జాప్యం వహించిన మిల్లర్లపై కలెక్టర్ ఆగ్రహం - జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** సిఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్)ను ఎఫ్‌సిఐ సకాలంలో అందించకుండా పెండింగ్ పెట్టుకున్న రైస్ మిల్లర్లపైన పీడీ యాక్ట్ నమోదు చేసి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎమ్ఆర్) డెలివరీ ప్రక్రియ పై మిల్లర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం సేకరించిన ధాన్యం తీసుకున్న రైస్ మిల్లర్లు. సకాలంలో సీఎమ్మార్ అప్పగించడంలో తీవ్ర జాప్యం చేస్తున్న మిల్లర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ఆయా రైస్ మిల్లుల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన ధాన్యం నిల్వలు విజిలెన్స్ తనిఖీ చేసి, నిల్వల్లో వ్యత్యాసం వచ్చిన మిల్లర్లపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో సిఎమ్ఆర్ పెండింగ్ పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. కల్వకుర్తి శ్రీలక్ష్మీవెంకట నరసింహస్వామి పారాబైడ్ రైస్ మిల్ ఇప్పటివరకు ఒక ఏసీకే కూడా ఎఫ్ సిఐకి అందించకుండా 13 ఏసీకేలు పెండింగ్లో ఉండడంపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు. సీతారామాంజనేయ ఇండస్ట్రీట్ గుడిపల్లి 162 ఏసీకేలు పెండింగ్ ఉండడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 50% పెండింగ్ ఒకే మిల్లులో ఉండడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. తనిఖీలు నిర్వహించి ధాన్యాన్ని పరిశీలించాలని కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలో పది రైస్ మిల్లుల వద్ద పెండింగ్లో ఉన్న 324 ఏసీకేలను ఎఫ్‌సిఐకి అందించకపోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 2022-/23 యాసంగి, వానా కాలం సీజన్ కింద 92 వేల 897 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఎఫ్ సిఐకి అందించాల్సి ఉండగా 43064 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మాత్రమే ఎఫ్ సి ఐకి అందించారని, 49833 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఇంకా అందించాల్సి ఉందని అందించకపోవడంతో చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. రానున్న 15 రోజుల్లో 100% ఎఫ్ సిఐకి సీఎంఆర్ బియ్యాన్ని అందిస్తామని కలెక్టర్ కు మిల్లర్లు హామీ ఇచ్చారు. ప్రభుత్వం గతంలోని డిసెంబర్ 30 వరకు డెడ్ లైన్ విధించిన విషయాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. అధిక శాతం పెండింగ్లో ఉంచుకున్న మిల్లర్ల నుండి ఇతర మిల్లర్లకు వరి ధాన్యాన్ని బదలాయించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా సివిల్ సప్లై అధికారి స్వామి కుమార్, డిఎం సివిల్ సప్లై బాల్ రాజ్ , మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు జూలూరి రమేష్, అసోసియేషన్ కార్యదర్శి రవి కుమార్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తిప్రతినిధి మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం వనపర్తి పట్టణంలో ని రాంనగర్ (11వార్డు) కాలనీ, కేడీఆర్ నగర్ (31వవార్డు )నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమం లో ఎమ్మెల్యే మేఘారెడ్డి తో పాటు పాల్గొన్నారు. ఈప్రజా పాలన కార్యక్రమంలో పార్టీలకతీతంగా ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. గతపది సంవత్సరాల బీఆర్ ఎస్ పాలనలో ప్రజా సమస్యలు పట్టించుకునే నాధుడే లేడని, ప్రభుత్వ భూముల కబ్జాలు, కమిషన్ల పైనే దృష్టి సారించి నాయకులు కోట్లకు పడగలెత్తరని ఆయన విమర్శించారు. నేటి నుంచి ప్రజా సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని, ఒక్కొక్కటిగా అన్ని సమస్యలను పరిష్కరించుకుందామని ఆయన చెప్పారు. జనవరి 6వ తేదీ వరకు కొనసాగే ఈ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకునే ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని, అందులో ఎలాంటి సందేహాలు ఉండకూడదని ఆయన అన్నారు. కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు సుమిత్రయాదగిరి, రాధాకృష్ణ, జయసుధ మధుసూదన్ గౌడ్, చీర్ల సత్యం సాగర్, విభూతి నారాయణ, కోఆప్షన్ సభ్యురాలు కైరున్ షఫీ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, లక్కాకుల సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వి క్రమ్ సింహారెడ్డి, పట్టణంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి : కల్వకుర్తి జేఏసి చైర్మన్ సదానందం గౌడు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అర్హులైన ప్రతి ఉద్యమకారుడుకి ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో ప్రకటించిన ఇంటి స్థలాలను ఇవ్వాలని జేఏసీ చైర్మన్ సదానందం గౌడు ప్రభుత్వానికి శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు. ఎఫ్ఐఆర్ ఉన్న ఉద్యమకారులు యధావిధిగా దరఖాస్తు చేసుకోవడంతో పాటు ఎఫ్ఐఆర్ లేని ఆనాటి చురుకైన ఉద్యమకారులు కూడా తమ తమ దరఖాస్తులను అధికారులకు అందజేయాలని సూచించారు. ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులని ఆదుకోవడానికి 250 గజాల స్థలాన్ని ప్రతి ఒక్కరికి ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కల్వకుర్తి నియోజకవర్గం లో కల్వకుర్తి, వెల్దండ, ఆమనగల్లు ,తలకొండపల్లి, చారగొండ మండలాల్లో తెలంగాణ ఉద్యమం జేఏసీ ఆధ్వర్యంలో ఉధృతంగా కొనసాగిందన్నారు, దక్షిణ తెలంగాణలోనే 175 రోజులు నిరాహార దీక్షలు చేసినట్లు గుర్తు చేశారు, కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి చొరవ తీసుకొని ఇంటి స్థలాలు ఇవ్వాలని సదానందం గౌడు విజ్ఞప్తి చేశారు,

## ప్రజాపాలన దరఖాస్తులను జాగ్రత్తగా భద్రపరచాలి

### : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**ఇటిక్యాల మేజర్‌న్యూస్.** జోగులాంబ గద్వాల జిల్లా శనివారం గద్వాల్ జిల్లాలో ఇటిక్యాల మండలం నక్కలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ జరుగుతున్న తీరును, చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ మరియు ఆలంపూర్ శాసన సభ్యులు విజయుడు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తుదారులు చేసుకున్న ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 3వ రోజు ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాలలో ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్వీకరించిన దరఖాస్తులను జాగ్రత్త గా భద్రపరచాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజల నుంచి స్వీకరించే దరఖాస్తులకు అవసరమైన ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, జిరాక్స్ కాపీ లు ఫోటోలు తదితరాలు జత చేశారా అనే విషయాన్ని సంబంధిత అధికారులు, సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం స్వీకరించాల్సిందిగా కలెక్టర్ సూచించారు. దరఖాస్తులను సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించి లబ్ధిదారులకు రశీదు అందజేయాలని అన్నారు. అనంతరం ఎర్రవల్లి మండలం తిమ్మాపూర్ గ్రామ పంచాయితి లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలోతహసిల్దార్లు నందిని.వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


